క్లుప్తంగా

విద్యుత్ స్తంభాలపై విచారణ

కనిగిరి రూరల్: తమ వార్డుకు కేటాయించిన విద్యుత్ స్తంభాలు వేయలేదని కౌన్సిల్ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశంపై ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కమిషనర్ డీవీఎస్ నారాయణరావు విచారణ నిర్వహించారు. సంబంధిత మున్సిపల్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్లను పంపి వార్డుల వారీగా ఎక్కడెక్కడ కొత్త విద్యుత్ స్తంభాలు వేశారనే దానిపై నివేదిక తెప్పించుకున్నారు. మున్సిపాలిటీకి వేయాల్సిన 96 కొత్త విద్యుత్ స్తంభాల్లో 90 వరకు 20 వార్డుల్లో వేశారని, మరో 6 స్తంభాలు వేసే క్రమంలో స్థల సమస్య ఉన్నందున వాటిని పరిష్కరించి వేసే క్రమంలో జాప్యం జరగడంతో ఆ ప్రదేశాల్లో స్తంభాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. అయితే ఒకట్రెండు వార్డుల్లో పూర్తిగా కొత్త స్తంభాలు వేయక పోవడం వల్ల కౌన్సిల్ సభ్యులు సమావేశంలో అడిగినట్లు తెలిపారు. త్వరలో మున్సిపాలిటీకి కొత్తగా మరికొన్ని విద్యుత్ స్తంభాలు వస్తున్నట్లు చెప్పారు. వాటిని పూర్తిగా స్తంభాలు వేయని వార్డుల్లో తొలి ప్రాధాన్యతగా వేయిస్తామని చెప్పారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులో వేసిన కొత్త స్తంభాలను విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ కలిసి తానూ స్వయంగా పరిశీలిస్తానన్నారు. కొత్తగా వేసిన విద్యుత్ స్తంభాలపై కనిగిరి మున్సిపాలిటీకి చెందినవిగా, వార్డు నంబర్‌తో సహా పెయింట్‌తో రాయించినట్లు తెలిపారు. ఈ మేరకు పూర్తి నివేదికను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌కు అందచేస్తానని కమిషనర్ పేర్కొన్నారు.

తాత్కాలిక తరగతి గదులు ప్రారంభం

టంగుటూరు: మండలంలోని కందులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో తాత్కాలిక తరగతి గదులను సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, నాయకులు ఉప్పలపాటి రామరాజు సోమవారం ప్రారంభించారు. ఉప్పలపాటి సుబ్బరాజు, మన్నం వెంకయ్య, రామిశెట్టి దాసయ్య, ఉప్పలపాటి సత్యనారాయణరాజు, పసుమర్తి ఆనంద్, హెచ్ఎం శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

పీసీపల్లి: మండల పరిధిలోని నేరేడుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పూర్వ విద్యార్థుల తరుపున పిచ్చిరెడ్డి, ఎంఈఓ శ్రీనివాసులు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. నేరేడుపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు అంజనీదేవి, సీఆర్పీ బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, గౌస్, నాగేంద్రం, పేరెంట్ కమిటీ చైర్మన్ పులి రవి పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.13,43,666

కొండపి: జరుగుమల్లి మండలం కామేపల్లిలోని పోలేరమ్మ తల్లి దేవస్థానానికి 3 నెలల 13 రోజుల్లో భక్తులు కానుకల రూపంలో రూ.13,43,666 సమర్పించినట్లు ఈఓ ఆర్. శివశంకర్ పేర్కొన్నారు. సోమవారం హుండీ కానుకలు లెక్కించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ జీపీ సత్యన్నారాయణతోపాటు ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ భవనానికి శంకుస్థాపన

మద్దిపూడి: మండలంలోని చిమట గ్రామంలో సహకార సంఘం శాశ్వత భవన నిర్మాణానికి సొసైటీ అధ్యక్షులు మాకినేని వెంకట్రావు సోమవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సచివాలయ ఆవరణలో సుమారు రూ.15 లక్షల నిధులతో భవనం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పులిచర్ల లక్ష్మమ్మ రామిరెడ్డి, వీరెళ్ల శ్రీను, మాకినేని ప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.శింగారెడ్డి పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన అవసరం

సీఎస్‌పురం(పీసీపల్లి): పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయాధికారి మధు అన్నారు. మండల పరిధిలోని డీజీపేట, పెదగోగులపల్లి గ్రామాల్లోని ఆర్‌బీకేల్లో రైతులకు ఖరీఫ్ పంటల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మండల వ్యవసాయ సహాయ సంచాలకుడు వెంకట రమణ మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘాలు ఏర్పడడం వల్ల ఉండే అవకాశాలు, సంఘం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాలు వివరించారు. జిల్లా వ్యవసాయాధికారులు వీవీ శేషమ్మ, శైలజారాణి, డీజీపేట సర్పంచ్ ఉటుకూరి సుదర్శనం, పెదగోగులపల్లి వైస్ సర్పంచ్ మిరియం వెంకటేశ్వర్లు, డీజీపేట సింగిల్ విండో చైర్మన్ వాడా లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

1011 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1038 బేళ్లు తీసుకురాగా 1011 కొనుగోలయ్యాయి. 40 పొగాకు బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.245, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.228.22 పలికింది.

ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం

కనిగిరి రూరల్: ప్లాస్టిక్ నిషేదంలో అందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని సోమవారం విద్యాశాఖ, ఎస్‌బీసీసీసెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హెచ్ఎం పద్మజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకం పర్యావరణానికి ముప్పుగా తెలిపారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు రమేష్‌బాబు, కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి అర్హుడికి న్యాయం

కనిగిరి రూరల్: అర్హులందరికీ న్యాయం చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ సచివాలయం(13,19) వార్డుల్లో, 2వ సచివాలయం(3,4)వార్డుల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ జల్లెడ పట్టి మరీ ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాన్ని అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. నూరుశాతం సంక్షేమ పథకాలు అర్హత కల్గిన వారందరికీ చెందాలనే ఉన్నత లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నట్లు చెప్పారు. జగనన్న సురక్షా ద్వార చిన్న చిన్న సాంకేతిక సమస్యలతో, అవగాహన లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతున్నట్లు చెప్పారు. కమిషనర్ డీవీఎస్ నారాయణ మాట్లాడుతూ సచివాలయ అధికారులు, వలంటీర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. వలంటీర్లు వారి పరిధిలోని గృహాల్లో ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. 2వ సచివాలయం పరిధిలో 294, 8వ సచివాలయం పరిధిలో 306 ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెన్నా నాగమ్మ, కన్వీనర్లు, గృహ సారథులు నల్లబాల రత్తమ్మ, పెన్నా ఏడుకొండలు, రామన బోయిన శ్రీను, చంద్రమౌళేశ్వరరెడ్డి, ఎస్‌కే రఫీ, ఎస్‌కే షకీల్, సయ్యద్ నాయబా, నాగరాజు, నర్సింహరావు, ఎస్‌కే నూర్, అడ్మిన్‌లు శైలజ, ఎస్‌కే జిలానీ, సచివాలయ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.



పీసీపల్లిలో అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు



ధృవీకరణ పత్రాలు అందచేస్తున్న చైర్మన్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు



ఇనిమెర్లలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీడీఓ



వాలిచర్లలో ధ్రువపత్రాలు అందజేస్తున్న తహసీల్దార్, సర్పంచ్

పామూరు: సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ సురేష్, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వగ్గంపల్లె, ఇనిమెర్ల గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్షలో భాగంగా వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం యాప్‌లో నమోదు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యను తెలుసుకుని వారి గడప వద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అండగా ప్రభుత్వం నిలుస్తుఐదన్నారు. ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, సర్పంచ్‌లు దేవనబోయిన సుబ్బయ్య, సిద్దమూర్తి లక్ష్మినారాయణరెడ్డి, బొమ్మన శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కే.రవికిరణ్‌శర్మ, గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: దరఖాస్తు చేసుకున్న గంటల వ్యవధిలోనే అర్హులకు 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నట్లు మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీఓ జీవీ. క్రిష్ణారావు షన్నారు. మండలంలోని వాలిచర్లలో తహసీల్దార్ బృందం, లింగంగుంట్లలో ఎంపీడీఓ బృందం జగనన్న సురక్ష నిర్వహించారు. వాలిచర్లలో 235 కుల, నివాసం, ఆదాయం, ఆధార్, రైస్ కార్డుల, రైతుల కౌలు కార్డులను, లింగంగుంట్లలో 65 వివిధ కేటగిరిలకు చెందిన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలన్నీ వచ్చి చేతరుతున్నాయన్నారు. మండల సర్పంచ్ సంఘ మాజీ అధ్యక్షుడు గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, మండల సచివాలయాల గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, చెక్కా రాము, వీఓఆర్డీ షేక్ షరీఫ్, సర్పంచ్‌లు మద్ది రత్తాలు, కత్తి, బాబు,కార్యదర్శి డేవిడ్, కె. రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. మండలంలోని పెదఅలవలపాడు, గుదేవారిపాలెం సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కన్వీనర్ అర్హులందరికీ పథకాలు అందాలన్న ఉద్దేశంతో కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రేగుల బాలయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

శ్రమ లేకుండా మా పిల్లల సర్టిఫికెట్లు పొందాను



నా పేరు ఎస్‌కే నన్నేబీ. నా ముగ్గురు పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉంది. దీంతో జగనన్న సురక్షలో వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకున్నా. సంబంధిత ఆధారాలు అందచేయగా ఎటువంటి శ్రమ లేకుండా సర్టిఫికెట్లు అందుకున్నాను. జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో మేలు చేస్తోందని సంతోషం వ్యక్తం చేసింది.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు



ఈ యువకుడి పేరు తన్నీరు బాబులు. కారు డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. టంగుటూరు 3వ సచివాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తు చేసుకున్నాడు. వలంటీరు తన ఇంటికి వెళ్లి అర్జీతో పాటు సమర్పించిన పత్రాలు పరిశీలించగా అధికారులు వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేశారు. గతంలో ఇవే ధ్రువీకరణ పత్రాల కోసం పనికి సెలవు పెట్టి కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగానని, జగనన్న సీఎం అయ్యాక సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి అన్ని సేవలు అందిస్తున్నారని సంతోషంగా చెప్పాడు.



ఇతని పేరు నరేష్ బాబు. కొండపి మండలం చిన వెంకన్నపాలెం ఎస్సీ కాలనీ. కుల ధ్రువీకరణ పత్రం అవసరం కావడంతో వలంటీర్‌ను సంప్రదించాడు. వలంటీరు ఇంటికి వచ్చి అవసరమైన పత్రాలను తెలియజేసి దరఖాస్తు చేయించారు. గ్రామ సచివాలయంలో జరిగిన సురక్ష కార్యక్రమంలో అధికారులు కులధ్రువీకరణ పత్రాన్ని ఉచితంగా అందించారు. గతంలో మండల కార్యాలయం చుట్టూ ఇదే సర్టిఫికేట్ కోసం వారం రోజులు తిరిగానని, సీఎం జగన్ మాత్రం ఇంటి వద్దకే సర్టిఫికెట్లు అందించడం బాగుందని నరేష్‌బాబు సంతోషం వ్యక్తం చేశాడు.

నేరుగా ఇంటికే ధ్రువీకరణ పత్రాలు



వెన్నూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు



అంకేపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ రాజశేఖర్



టంగుటూరులో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న అశోక్‌బాబు



విప్పగుంటలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న నాయకులు, అధికారులు

కొండపి/టంగుటూరు/మద్దిపూడి: అర్హులందరికీ ప్రభుత్వ సేవలే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. సోమవారం కొండపి మండలంలోని వెన్నూరు, పెట్లూరు, టంగుటూరులో సచివాలయం 3,4, సింగరాయకొండ మండలంలో మూలగుంటపాడు సచివాలయం-1, సింగరాయకొండ 3వ సచివాలయం, మండలంలోని కెల్లంపల్లి, అంకేపల్లి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో అశోక్‌బాబు పాల్గొని అర్హులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ.. అర్హత ఉండి సంక్షేమ పథకం అందలేదన్న మాట పేదల నోట వినిపించరాదన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే జగనన్న సురక్ష లాంటి గొప్ప కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాల కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా స్వగ్రామంలోనే ఉచితంగా అందజేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. ఈ తరహా పాలన దేశంలో ఎక్కడా లేదని, ఆ ఘనత జగనన్నదేనన్నారు. రాజకీయాల్లో 40 ఏళ్ల అనుభవం, 14 ఏళ్లు సీఎం అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు హయాంలో ఒక్కటైనా ఇలాంటి కార్యక్రమం చూశారా అంటూ ప్రజలను ప్రశ్నించగా లేదని సమాధానమిచ్చారు. పేదల తలరాత మార్చేలా సీఎం జగనన్న రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన, విద్యా కానుక లాంటి ఎన్నో బృహత్తర పథకాలను అమలు చేస్తున్న జగనన్నను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగనన్న సర్కార్ విత్తు నుంచి పంట విక్రయాల వరకు అన్నింటా అండగా నిలుస్తోందన్నారు. అలాగే గతంలో ఎన్నడూలేని విధంగా రైతులకు పంట నష్టపరిహారం(ఇన్‌పుట్ సబ్సిడీ) అందించడంతోపాటు ఉచిత పంటల బీమా వర్తింపజేస్తోందన్నారు. ఎప్పటికప్పుడు పంట నష్టాలను అంచనా వేస్తూ ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆదే సీజన్‌లో రైతులకు పరిహారాన్ని మన ప్రభుత్వం అందిస్తోందన్నారు. మద్దిపూడి మండలంలో 6718 మంది రైతులకు సుమారు రూ.37 కోట్ల పరిహారాన్ని ఈ నెల 8 వ తేదీన రైతుల ఖాతాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.

కొండపిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, తహసీల్దార్ టి.నరసింగరావు, టంగుటూరు కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపీటీసీ బొద్దు వాసంతి, సచివాలయ కన్వీనర్లు పులిచర్ల కోటిరెడ్డి, పమిడి హరికృష్ణ, సూదనగుంట సంధ్యారాణి, మద్దిపూడి మండలంలో తహసీల్దార్ సీహెచ్ కృష్ణారావు, ఎంపీడీఓ కే రాజశేఖర్, ఈఓఆర్డీ ఎస్‌కే నాగూర్‌వలి, వైఎస్సార్‌సీపీ నాయకులు బోగసముద్రం విజయ భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కొమరా రమణయ్య, కన్వీనర్లు జీ మహేష్, ఆలికేపల్లి వెంకటరెడ్డి, వాకమళ్ల రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి, బెల్లం వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణయ్య, వనిపెంట మల్లికార్జునరెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు నాసరయ్య, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

పొన్నలూరు: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం దొరుకుతోందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని విప్పగుంట, చౌటపాలెం సచివాలయాల పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు చొప్పర జ్యోతి, అనుమోలు ప్రసాద్, ఎంపీటీసీ కాట్రగడ్డ నరసింగరావు, దావులూరి మాల్యాద్రి, ఇడవలపాటి మాధవ, నవులూరి ప్రసాద్, చొప్పర మహేంద్ర పాల్గొన్నారు.

జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ కె.జలజాక్షి, డీటీ పి.అరుణ, పైడిపాడు సర్పంచ్ ఎన్. భాస్కర్, రెడ్డిపాలెం సర్పంచ్ ఎస్.సరస్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ టి.రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి జె.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి ప్రతీకలు సచివాలయాలు

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- కొండపిలో నూతన గ్రామ సచివాలయం ప్రారంభం



కొండపిలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొండపి: గ్రామ స్వరాజ్యానికి ప్రతీకలుగా సచివాలయాలు నిలుస్తున్నాయని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ఎదుట సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన కొండపి-1 గ్రామ సచివాలయాన్ని సోమవారం అశోక్ బాబు ప్రారంభించి మాట్లాడారు. సామాన్య ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో సీఎం జగనన్న గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నూతనంగా లక్షలాది ఉద్యోగాలు రావడంతోపాటు వలంటీర్ల ద్వారా ప్రజల ఇళ్లకు ప్రభుత్వ సేవలు తీసుకెళ్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఏపీ సచివాలయాలను చూసి ఇతర రాష్ట్రాలు సైతం అదే బాటలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుండటం గర్వకారణమన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో గ్రామ సచివాలయాలు దూసుకెళ్తున్నాయన్నారు. 545 ప్రభుత్వ సర్వీసులతో ప్రతి రెండు వేల మంది జనాభాకు ఒక సచివాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన సీఎం జగనన్న ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం వైఎస్సార్ సీపీ విజయదుంధుబి మోగించి సీఎంగా జగనన్న ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో కందుకూరు పీఆర్‌ఈఈ కోటేశ్వరరావు, డీఈ రవిబాబు, ఏఈ ప్రసాదరావు, అసిస్టెంట్ ఇంజినీర్ నాగబ్రహ్మం, తహసీల్దార్ టి.సింగారావు, ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, కార్యదర్శి అంకయ్య, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గొట్టిపాటి మురళి, వైస్ ఎంపీపీ ఆర్.కోటరాజు, వైస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల కోట్లింగయ్య, హరినారాయణ, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, చిన్నబ్బాయి, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



టంగుటూరు : మాట్లాడుతున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ

టంగుటూరు: గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయా శాఖల అభివృద్ధి పనుల వివరాలు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా పాలేరులో డీప్ బోరు, గ్రావెల్ రోడ్లు నిర్మించాలని అనంతవరం సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు ఏపీఓ సుభాషిణిని కోరగా త్వరలో పనులు చేపడతామన్నారు. పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ సుదీర్‌బాబు మాట్లాడుతూ.. పాడి రైతులు జగనన్న పాల వెల్లువలో భాగస్వాములు కావాలని, సబ్సిడీపై అందిస్తున్న దానా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వింగంగుంట రవిబాబు, వైస్ ఎంపీపీలు రావెళ్ల ప్రదీప్, దగ్గుమాటి సుమన్‌రెడ్డి, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

కనిగిరి రూరల్: గురుపౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక షిర్డీ సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఇస్కాన్ సంస్థ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్ దంపతులు, డాక్టర్ సుబ్బారెడ్డి దంపతులు, తాతిరెడ్డి దశరధరెడ్డి దంపతులు విశిష్ట పూజలు చేశారు. స్వామి పల్లకి సేవా ఊరేగింపు ఎంతో నియమ నిష్టలతో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ దంపతులు నిర్వహించారు.

ఉలవపాడు: మండల పరిధిలోని గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజుపాలెంలోని రత్నసాయి సురక్షిత మందిరంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఉలవపాడులోని సాయిబాబా మందిరం, రిజర్వు కాలనీలోని సాయిబాబా గుడి, కోనేరు వద్ద ఉన్న సాయిబాబా గుడిలో ప్రత్యేక హారతి, అభిషేకాలు నిర్వహించారు.

టంగుటూరు: మండలంలోని పలు గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయి మందిరాల్లో అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం, సామూహిక గురు పూజ, అర్చనలు, హోమాలు నిర్వహించారు. సింగరాయకొండ మండలం పాకలలో మహిళలు సామూహిక సాయి వ్రతాలు ఆచరించారు.



కనిగిరి బాబా ఆలయంలో పూజల్లో భక్తులు

పామూరు: గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా స్థానిక దేవాలయం వీధిలోని పోస్టాఫీస్‌వద్ద ఉన్న సాయిబాబా ఆలయంలో అర్చకులు వేదమంత్రాలతో బాబా మూలవిగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం సాయినాథుని ఉత్సవ మూర్తికి పుష్పార్చన నిర్వహించారు. మదన వేణుగోపాల స్వామి ఆలయంలో సాయంత్రవేళ సాయినాథుని ఉత్సమూర్తికి ఊంజల్‌సేవ చేశారు.

అదుపుతప్పి గ్రానైట్ లారీ బోల్తా



బోల్తా కొట్టిన గ్రానైట్ లారీ

- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

పొన్నలూరు: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి సైడ్ దిగిన గ్రానైట్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటన పొన్నలూరు చెరువు కట్ట సమీపంలోని ఓవీ రోడ్డుపై ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కనిగిరి నుంచి పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టుకు లారీలో గ్రానైట్ రాళ్లను తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో పొన్నలూరు చెరువు కట్ట సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి లారీ సైడ్‌కు దిగింది. అయితే ఇటీవల ఓవీ రోడ్డు నిర్మాణం జరగడంతో రోడ్డు మార్జిన్‌కు మట్టి పోశారు. దీంతో సైడ్‌కు దిగిన లారీ టైర్లు మట్టిలో జారిపోయి లారీ పల్టీ కొట్టింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ శివయ్య, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని వెంటనే స్థానికులు చికిత్స కోసం హాస్పటల్‌కు తరలించారు.